విద్యార్థుల మానవహారం

విశాలాంధ్ర-సోంపేట : మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంస్కారభారతి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ జైభీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలపై కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇదే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంస్కారభారతి, శ్రీకుమార్, కె.ఆర్.కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్స్ శ్రీరామ్మూర్తి, కవిబాబు, గోపాలరావు, శేషాద్రి, వై.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై డీపీఓ రమణ సంతృప్తి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : చినతుంగాం సచివాలయం పరిధిలో జరుగుతున్న పారిశుధ్యం తదితర అంశాలపై డివిజనల్ పంచాయితీ అధికారి ఐ.వి.రమణ బుధవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంతబొమ్మాళి మండలంలోగల చిన్నతుంగాం గ్రామ పంచాయతి లో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి. రమణ సందర్శించారు. స్తానిక సర్పంచ్ శిమ్మ గోవిందరావు అధ్యక్షతన ముందుగా, సచివాలయం సందర్శించి, సిబ్బంది హాజరు పరిశీలించారు. చిన్నతుంగాం, తాళ్లవలస, కాపు గోదాయవలస పంచాయతీల రికార్డుల తనికీ చేసి, తదుపరి గ్రామాల్లో గల ఆరోగ్య అవగాహన సర్వే సచివాలయం సిబ్బంది ద్వారా చేస్తున్న సర్వే పై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీలో తాగునీటి వసతి పరిశీలించారు. చిన్నతుంగాం, కృష్ణచంద్రపురం, తాళ్లవలసలో పర్యటించి పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి. ఏ.గోపాలరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయితీ కార్యదర్శిలు సంఘము అధ్యక్షుడు, దుంపల. శ్రీనివాస్‌రావు, తాళ్లవలస, కె.జి.వలస పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

104 సర్వీస్ ఉద్యోగుల సమస్యలపై వినతి

విశాలాంధ్ర-కొత్తూరు : ఆరోగ్య శాఖ పరిది లోకొచ్చే. 104 సర్వీస్ ఉద్యోగ సంఘాల.రాష్ట్ర కమిటీ.పిలుపు.మేరకు ఇక్కడ 104 సర్వీస్ ఉద్యోగులు తమ సమస్యలు పై టీడీపీ నాయకులు, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యలు నూతన ప్రభుత్వం పరిష్కారించాలని ఉద్యోగులు కోరారు. వినతి పత్రం పై వైస్ ఎంపీపీ లోతుగెడ్డ స్పందిస్తూ స్థానిక ఎంఎల్ఏ మామిడి గోవిందరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, సిఎం దృష్టికి తీసుకువెళతానన్నారు.

డిప్యూటీ డిఇఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : మండల కేంద్రమైన సంతబొమ్మాలిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డిఇఓ విలియం బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు పట్టీలను పరిశీలించారు. అలాగే అకాడమిక్ రికార్డ్స్ ను పరిశీలించారు. పాఠశాల పనితీరు పట్ల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కొంతసేపు మాట్లాడారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

మా గ్రామానికి రహదారి నిర్మాణం పూర్తి చేయించండి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం తొగిరి పంచాయతీ తర్లిగిరిజన గ్రామానికి రహదారి నిర్మాణం పూర్తి చేయించాలని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆ గిరిజన గ్రామ ప్రజలు కోరారు. 21, 12, 2018 న తొగిరి రోడ్డు నుండి తర్లి గ్రామానికి రోడ్డు నిర్మించుటకు పంచాయతీరాజ్ శాఖ నుండి 56లక్షల రూపాయలను నాటి నేటి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంజూరు చేయించారని గ్రామస్తులు తెలిపారు. ఆ పనులకు శంకుస్థాపన చేసి శరగవేగముతో నిర్మాణాలు జరిగి అనంతరం ప్రభుత్వం మారడంతో ఆ రోడ్డుని పట్టించుకునే నాధుడు లేదని వారు వాపోయారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనుచందంగా నాడు మీరు వేసిన రోడ్డు తప్ప నేటికీ పక్కా రోడ్డు నిర్మాణం జరగలేదని వారు ఆందోళన వ్యక్తపరిచారు. మీరు పరిశీలించి తర్లి గిరిజన గ్రామానికి శాశ్వత రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పలాస నియోజకవర్గంలో ఉన్న మండల అధికారులతో పాటు క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ప్రతి పింఛన్ దారులకు ఇంటి వద్ద పంపిణీ చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు, కాలువల పూడిక తీత పనుల్ను త్వరగా చేపట్టాలని, తద్వారా ముందుగా అన్ని చెరువులు నీటితో నింపి రైతులకు సాగునీరు అందించాలని.తెలిపారు.వజ్రపుకొత్తూరు మండలం లో మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయం లో ఏ విధంగా ఉపాధి అవకాశాలు చేయగలమనే దానిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల మండలం అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బందులు ఉండకూడదు

ఖరీఫ్‌కు పూర్తి స్థాయిలో నీరందాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఖరీఫ్ పంటకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిచేలా పనులు పూర్తి చెయ్యాలని, రైతులు కు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులకు సూచించారు. సాగునీటి కాలువల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక వంశధార ప్రాజెక్ట్ సర్కిల్ కార్యాలయంలో సాగునీటి సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం అయన సమీక్ష నిర్వహించారు. ఇటీవల వంశధార కుడి ప్రధాన కాలువ పరిశీలనలో గుర్తించిన సమస్యలపై అరా తీశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇస్తుందని, రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో చిట్ట చివరి భూములకు సైతం సాగునీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని, గుర్రపుడెక్క, పూడిక తీత పనులు చేపట్టాలని, మరమ్మత్తు పనులు అవసరమైతే యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వంశధార ఎస్ ఈ బి. రాంబాబు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌కు పలువురు ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం వద్ద హ్యాట్రిక్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌కు పలువురు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం కవిటి, సొంపేట, కంచిలి మండలాల శ్రీ చింతామణి కేబుల్ ఆపేటర్లు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే అశోక్ ను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల కేబుల్ ఆపరేటర్లు దిక్కల బాబురావు,బి వెంకటరమణ,టి సోమేశ్వరరావుమోహన్ రావు,కిరణ్,భాస్కరరావు, కామేష్,కర్రీ లచ్చయ్య పాల్గొన్నారు. అలాగే దివ్యాంగుల తరుపున ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ%శీ% అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు వ్యాంగుల సంఘ సభ్యులను ఎంతో ఆప్యాయతతో ఆహ్వానిస్తూ ఈ చిరు సత్కారాన్ని స్వీకరించి దివ్యాంగుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పితాంబరం, మోహనరావు, రమేష్, ధర్మరాజు, రాజు, ఢిల్లీరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు అండగా మనం గ్రూప్ సభ్యులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని డి గొనపపుట్టుగ పంచాయతీలో గల వడ్డి జల్లుపుట్టుగ గ్రామానికి చెందిన దశరథ దళాయి గత కొన్ని సంవత్సరాలుగా కడుపులో పేగులు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. వీరిది చాలా నిరుపేద కుటుంబం. కష్టపడి పనిచేస్తే తప్ప పూట గడవని పరిస్థితి.ఇలాంటి వ్యక్తికి ఇంత పెద్ద వ్యాధి రావడంతో ఇంట్లో వారు కన్నీరుమున్నీరు విలపిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా కొక్కిలిపుట్టుగ గ్రామానికి చెందిన యువకులు (వైజాగ్) లో విధులు నిర్వహిస్తు మనం గ్రూపుగా ఏర్పడి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం దాశరధి కుటుంబ సభ్యులకు అందజేశారు. మరి కొంతమంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి దాశరధి కుటుంబాన్ని ఆదుకోవాలని మనం గ్రూపు సభ్యులు కోరారు.

ఉత్సాహంగా సైకిల్ అవగాహన ర్యాలీ

- యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం వద్ద నుంచి రెండు కిలోమీటర్ల సైకిల్ అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక ప్రారంభించారు. అనంతరం యువతతో పాటు జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు సైక్లింగ్ లో పాల్గొన్నారు.ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి, అంబేద్కర్ కూడలి డే అండ్ నైట్ మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు సాగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఈ దినం రెండు కిలోమీటర్ల సైకిల్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఏ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస ఆవడం వల్ల మానసిక, ఆరోగ్య సమస్యలతో క్రుంగిపోవడం తోపాటు పాటు దేశ ఆర్థిక వ్యవస్థ చాలా నష్టపోతుందని ఈ సందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు. ఈ మాదిక ద్రవ్యాలు వినియోగం వలన సమాజంలో అనేక విధమైన దుష్పరిణామలు జరుగుతున్నాయని, డ్రగ్స్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ అనేక విధమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాల వద్ద తెలియని వ్యక్తులు చాక్లెట్, ఇతర వస్తు రూపంలో ఇచ్చినట్లయితే అటువంటి స్వీకరించరాదని పిల్లలు, యువతను కోరారు. అటువంటి మత్తు పదార్థాల క్రయ విక్రయాలు సమాచారాన్ని డైల్ 100,112 కు గాని, సంబంధింత పోలీస్ అధికారులకు తెలియజేసి జిల్లా పోలీస్ శాఖ సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ సైకిల్ ర్యాలీలో ఆదనపు ఎస్పీలు డాక్టర్ జి ప్రేమ కాజల్, డి గంగాధరం, జిల్లా యూత్ అధికారి ఉజ్వల్, సిఐలు సన్యాసినాయుడు, ఉమామహేశ్వరరావు, అవతారం,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది, యువత పాల్గొన్నారు.

ఘనంగా పారిశుద్ధ్య వారోత్సవాలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని దూగానపుట్టుగ గ్రామంలో సర్పంచ్ దూగాన భద్రాచలం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో గల రహదారుల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపదులను ప్రోక్ లైనర్ సహాయంతో తొలగించారు. కాలువల్లో చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ చల్లారు.వాటర్ ట్యాంకులు క్లీనింగ్ తదితర పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపత్ తక్షణమే రద్దు చేయాలి : ఎఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-పలాస : దేశ రక్షణను పణంగా పెట్టే అగ్నిపత్ వెంటనే రద్దు చేసి పాత పద్దతిలోనే ఆర్మీ రిక్రూట్మెంట్ చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరు వాసుదేవరావు, కోన్న శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థను సైతం ప్రైవేటీకరణకు పూనుకోవడం మోడి ప్రభుత్వానికి చెల్లిందని, కేవలం నాలుగేళ్ళ మాత్రమే ఉపయోగించుకోని తర్వాత ఇంటికి పంపి వారికి ఎటువంటి పింఛను, ఇతర సదుపాయాలు లేకుండా చేయడం చూస్తుంటే బిజెపికి దేశ రక్షణ వట్ల ఎంత చిత్తశుద్ది ఉందో అర్ధమవుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను దేశ రక్షణ వ్యవస్థను ప్రైవేటీ వారికి అప్పగించరాదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపత్ పథకం వలన ఇప్పటికే దేశవ్యాప్తంగా యువత నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైన, కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అగ్నిపత్ ద్వారా 100 మందిని ఆర్మీలోకి తీసుకుంటే వారిలో 25మందిని మాత్రమే పర్మినెంట్‌గా ఆర్మీలోకి తీసుకుంటారని, మిగిలిన 75 మందిని రిక్రూట్మెంట్ అయినప్పటికీ నాలుగేళ్ల తరువాత వారిని బయటికి పంపడం ద్వారా దేశ రక్షణకు ముప్పు ఏర్పడుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం బిజెపి ప్రభుత్వం స్పందించి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో అగ్నిపత్ రద్దు చేస్తూ జీవో విడుదల చేయాలని, పాత పద్దతుల్లోనే ఆర్మీ రిక్రుట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు వెంకటరావు, వల్లభరావు, గుణశేఖర్, సుందరరావు, చంద్, సాయిలు పాల్గొన్నారు.

నియామకాల రద్దు చేయాలంటూ మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో పూర్వపు వీసీ హయాంలో చేపట్టిన నియామకాలను రద్దు చేయాలన్న డిమాండ్‌తో వర్సిటీ వద్ద జూలై 1వ తేదీన చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని దళిత జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఎచ్చెర్లలోని ఎస్సీ కాలనీ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను బ ధవారం ఆవిష్కరించారు. వర్సిటీలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా 34 మంది బోధనేతర సిబ్బందిని నియమించారని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయమై ప్రస్తుత వీసీకి వినతిపత్రం ఇచ్చామని, కమిటీల పేరిట కాలయాపన తప్ప చర్యలు చేపట్టలేదన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వర్సిటీలో ఎస్సీ, ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింజేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫైర్ సాధన సమితి కన్వీనర్ టొంపల రమణ, సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తండ్యాన లక్ష్మణరావు, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా నేతలు నేతల అప్పారావు, పురుషోత్తం రాంబాబు, అంబేద్కర్ యువజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో 19 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-పలాస: విజయవాడ రైల్వే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీ లో భాగంగా, విశాఖపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ బి.మోహనరావు సూచనలు మేరకు విశాఖపట్నం లైన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వెంకట్రావు ఆధ్వర్యం లో జి ఆర్ పి శ్రీకాకుళం ఓపి ఎస్సై ఎం. మధుసూదన్ రావు,పలాస ఎస్ ఐ ఎస్ కె .షరీఫ్, సిబ్బందితో కలిసి బుధవారం పలాస రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 2, 3లలో వచ్చి పోయే రైళ్లలో ముమ్మర తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన జుబేర్ నజీర్ సయ్యేద్, శ్యాంలు ఒడిస్సా నుండి పలాస రైల్వే స్టేషన్ వచ్చి పలాస రైల్వే స్టేషన్ మీదుగా మహారాష్ట్ర కు అక్రమముగా గంజాయి రవాణా చేసేందుకు ప్లాట్ ఫామ్ నెంబర్ 2 లో ఉండగా వారిని అదుపులోకి తీసుకొని, ఇద్దరు వద్ద నుండి సుమారు 19 గంజాయి ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ సుమారు 1,95,000 రూపాయలు ఉంటుందని పలాస రైల్వే ఎస్సై కే వెంకట్రావు తెలిపారు.ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కై విశాఖపట్నం రైల్వే కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. అక్రమ గంజాయి రవాణా నిర్మూలించడానికి పలాస గవర్నమెంట్ రైల్వే పోలీస్ లు ప్రత్యేక బృందాల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పాటు చేసి,పలాస రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస మండలం తాళ్లభద్ర రైల్వేగేటు సమీపంలో షాలిమార్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న రైలు నుంచి అస్సాంకు చెందిన ఆంద్ర బహదూర్ బోరో రైలు నుంచి జారీ పడి తీవ్ర గాయలపాయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తోటి ప్రయాణీకులు రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో పలాస 108 సిబ్బంది తారకేశ్వరరావు, పైలట్ కెల్లి శ్రీనివాసరావు ఘనట స్థలానికి చేరుకొని గాయాలైన క్షతగాత్రునికి ప్రాథమిక చికిత్స అందించి పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పలాస జీఆర్పి పోలీసులు తెలిపారు.

స్వాతంత్రోద్యమాన్ని ఉర్రూతలూగించింది వందేమాతరం

గాంధీ మందిరంలో బంకించంద్ర ఛటోపాధ్యాయ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించి ఉర్రూతలూగించిన సాహిత్య స్ఫూర్తి వందేమాతరం గేయమని అని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వందేమాతరం గీత రచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయ జయంతి గాంధీ మందిరంలో బుధవారం జరిగింది. విగ్రహ దాతలు, రిటైర్డ్ ప్రొఫెసర్ నిక్కు అప్పన్నతో పాటు గాంధీ మందిరం బృందం బంకించంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. స్వాతంత్రోద్యమ కాలంలో ప్రతి భారతీయునిలో దేశభక్తిని నింపి కార్యోన్ముఖులను చేసేందుకు వందేమాతరం గేయం ఒక నినాదంగా ముందుకు సాగిందన్నారు. బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన ఆనందమఠం అనే కావ్యంలోంచి వందేమాతరం గేయాన్ని నాటి ఉద్యమానికి స్ఫూర్తిగా అందరూ ఆలపించారన్నారు. భారతీయులందరూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటికీ కొనసాగించేందుకు వందేమాతరం గేయం ఎంతగానో దోహదపడుతుందని వక్తలు అన్నారు. అవధాన పండితులు పైడి హరనాధరావు మాస్టార్ బంకించంద్ర ఛటోపాధ్యాయ గొప్పతనాన్ని వివరిస్తూ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు జామి భీమశంకర్, సురంగి మోహన్రావు, బరాటం లక్ష్మణరావు, మెట్ట అనంతం భట్లు, పందిరి అప్పారావు, మహిబుల్లాఖాన్, కొంక్యాన వేణుగోపాల్, నిక్కు హరిసత్యనారాయణ, గుత్తు చిన్నారావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పల్లెలే పట్టుకొమ్మలని భావించే ప్రభుత్వాలు ఐదేళ్లలో కనీస అభివృద్ధికి నోచుకోక పాలకులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు ప్రభుత్వం మారడంతో జనాభా ప్రాతిపదికన ఒక్కొక్క పంచాయతీకి ఐదు లక్షల వరకు నిధులను మంజూరు చేసి మౌలిక వసతులు కల్పనకు వినియోగించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా మండల పరిషత్ కార్యాలయాలు పంచాయ తీల పారిశుధ్య పనులకు మొదటి ప్రధాని ఇతను అందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పడుతున్నారు. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులను కూడా గత వైసిపి ప్రభు త్వం దారి మళ్లించి గ్రామాల అభివృద్ధికి విఘాతం కలిగించింది అన్న విమర్శలు ఉన్నాయి. నూతనంగా ఏర్పాటు అయిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పంచాయతీలో పారిశుధ్య పనులతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పన వంటి అంశా లకు మొదటి ప్రాధాన్యత అందించి పనులు చేపడుతున్నారు. మండలం లోని 30 పంచాయతీల్లో ఈ పనులు ప్రారంభించినట్లు ఎంపీడీవో వాసు దేవరావు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనుగుల వలస సర్పంచ్ నూకరాజు గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వ హించారు. తెలుగుదేశం ప్రభుత్వం పంచాయతీలకు ప్రాధాన్యత కల్పిం చిందని చంద్రబాబు నాయుడు ప్రభు త్వానికి సర్పంచులు అభినందనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే పంచాయతీలపై దృష్టి సారిం చి అభివృద్ధి పథంలో నడిపించడం చంద్రబాబు నాయుడు కే సాధ్యమని రాజు అన్నారు. ఒక్క సారిగా సర్పం చుల్లో ఉత్సాహం వచ్చిందని తెలిపారు.

నగరికటకంలో చోరీ 20 తులాల బంగారం అపహరణ

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం నగర్ కటకం గ్రామానికి చెందిన మేజర్ శ్రీనివాసరావు ఇంటిలో దొంగతనం జరిగిందని బుధవారం ఆయన జలుమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పెద్ద కుమారుడు అనారోగ్య కారణంగా హైదరాబాద్ వైద్య సేవలకు వెళ్లినట్లు తిరిగి బుధవారం ఇంటికి చేరే సమయానికి తలుపులు తీసి బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఆయన ఫిర్యాదులు పేర్కొన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్ ప్రారంభించారు. బీరువాలో ఉన్న 20 తులాల బంగారం పోయినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. దీనిపై సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సీ మధుసూదన్ రావు తో పాటు క్లూస్ టీం సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు.

టెట్ ఫలితాల్లో 'తోలాపి' యువకుడి ప్రతిభ

స్టేట్ ఫస్ట్ ర్యాంకులో నిలిచిన శేషాద్రినాయుడు

విశాలాంధ్ర-పొందూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్- (టెట్) పలితాలలో మండలం తోలాపి గ్రామానికి చెందిన అన్నెపు శేషాద్రినాయుడు. ప్రతిభ కనబరిచాడు. టెట్పలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించాడు. చిన్నప్పటినుంచి చదువులో ప్రతిభకనబరిచే శేషాద్రినాయుడు టెట్లోను ప్రతిభ చూ పాడు. శేషాద్రినాయుడు తండ్రి ధర్మారావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. శేషాద్రినాయుడు టెట్లో మొదటిర్యాంకు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. టెట్లో మొదటిర్యాంకు సాదించిన యువకుడిని ఐపీఎస్ అధికారి కంచి శ్రీనివాసరావు సన్మానించారు.

ప్రభుత్వ పాఠశాలలో చేరండి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఎంఆర్పిసీలు కోరారు. ఆమదాలవలస మున్సిపాలిటీ గేటు పరిసర ప్రాంతంలో సర్వ శిక్ష అభియా న్ ఆధ్వర్యంలో మనం బడికి పోదాం కార్యక్రమం నిర్వహించారు. విద్యా ర్థులు సేకరణలో భాగంగా ఎమ్మార్సీ సిబ్బంది ఓఎస్సీ సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో గుర్తించిన ఇద్దరు విద్యార్థులను దగ్గర్లో ఉన్న పాఠశాలల్లో చేర్పించామన్నారు.ఈ కార్యక్రమంలో బి. నర్సింగ్ రావు, పి .శ్రీధర్, పి. ముత్యాలరావు, బి. వరహాల నాయుడు, సిహెచ్. శైలజ, కె.జ్యోతి, డి. ధనలక్ష్మి, ఎం.రమణ, పి. మల్లేశ్వరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్లు అందజేత

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మరువాడ ఎంపీయుపి స్కూల్ కి మరువాడ యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. 45,000 విలువచేసే కంప్యూటర్ పరికరాలు వితరణగా అందజేశారు. విద్యా కమిటీ చైర్మన్ సూరాడ దాసరాజు చేతుల మీదుగా హెచ్ఎం రాజీవ్ కు అందించారు. దాసురాజు మాట్లాడుతూ యూత్ పెద్దలు సహకారంతో, పాఠశాల అభివృద్ధికి డెల్ సిపియు, వ్యూ సోనిక్ మానిటర్, హెచ్పి ప్రింటర్ అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మరువాడ యూత్ అసోసియేషన్, గ్రామ పెద్దలకు విద్యా ర్థులు తల్లిదండ్రుల తర ఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - కొత్తూరు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాలమేరకు కే.రాణి జూనియర్ సివిల్ జడ్జి- మరియు కమ్ప్రూర్సన్, మండల న్యాయ సేవ సంస్థ, కొత్తూరు అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాల సందర్భంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులు, కొత్తూరు సీఐ వేణు గోపాలరావు, ఎస్సై నారాయణ స్వామి, కొత్తూరు, హిరమండలం పోలీసు వారు మరియు శ్రావణి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌తో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం ఉద్దేశించి ర్యాలీని కొత్తూరులో నిర్వహించడం జరిగింది. న్యాయవాదులు, బార్ అసోసియేషన్, కొత్తూరు వారు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వినియోగించడం మరియు అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు వీటి వలన జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలు విడనాడి మానసిక, శారీరక ఆనందాన్ని పొంది తద్వారా అభివృద్ధి చెందాలని కోరారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి జీవితంలో ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించడానికి కృషి చేయాలని కోరారు. శ్రావణి, ఎస్సీఈబీ సబ్ ఇన్స్పెక్టర్ కొత్తూరు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు, యువత పాత్ర కీలకమన్నారు. చెడు సావాసాలకు గురై, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని తెలియజేశారు. విద్యార్థులు నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. గంజాయి, హెరాయిన్, నల్లమందు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని తెలియజేశారు. అలాగే ఈ కేసులలో ఎవరైనా పట్టుబడిన యెడల వారికి చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. కొత్తూరు సిఐ వేణు గోపాల్ రావు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయిన వారి పట్ల కోపగించుకోకుండా ప్రేమాభిమానాలు చూపించి నెమ్మదిగా వారిని మత్తు పదార్థాలను వాడడం వలన వచ్చే అనర్థాలు గురించి తెలియజేస్తూ, వారిని రక్షించుకోవాలని, అలాగే ఆ మత్తు పదార్థాలు భారి నుండి వారికి రక్షించు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు, విద్యార్థిని విద్యార్థులు, స్కూలు సిబ్బంది, కొత్తూరు సి.ఐ, ఎస్.ఐ కొత్తూరు, హిరమండలం పోలీసులు వారు మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మరియు ఇతర మహిళా పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్ఈఆర్‌కు ఘనస్వాగతం.. తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర- రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గ శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) ప్రమాణ స్వీకారం చేసి ఎంఎల్ఏగా పదవి భాద్యతలు చేపట్టి బుధవారం జిల్లాకు, ఎచ్చెర్ల నియోజకవర్గానికి మొట్ట మొదటి సారిగా విచ్చేయసున్నసందర్భంగా విశాఖపట్నం విమానాశ్రయం వద్ద ఎంఎల్ఏ ఎన్ఈఆర్‌కు ఎచ్చెర్ల నియోజకవర్గ కూటమి జెఏసి కన్వీనర్ ముప్పిడి సురేష్ ఆద్వర్యంలో సుమారుగా 500 కార్లుతో కూటమి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే జిల్లా ముఖ ద్వారమైన పైడిభీమవరం, కోష్ట, పతివాడపాలేం, రణస్థలం, వద్ద ఘనంగా స్వావగతం పలికి భారీ గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఉమ్మడి పార్టీ నాయకులు ముప్పిడి సురేష్, పిషిని జగన్నాధం నాయుడు, పిస్నింటి వెంకట బానోజీ నాయుడు, లంక ప్రభాకరావు, ఇజ్జాడ శ్రీనివాసరావు, డిజిఎం ఆనందరావు, వెలిచేటి సురేష్, మన్నే వరహామూర్తి, బెండు మల్లేసు, దుమ్ము అశోక్, కనకారావు, శ్యామలరావు, మధుబాబు, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, కార్యక్తలు ,అభిమానులు కార్లు,బైక్‌లుతో భారీగా ర్యాలీ నిర్వహించారు.

ఎన్ఈఆర్‌కు ఘన స్వాగతం పలికిన విశ్వక్సేన్

విశాలాంధ్ర - లావేరు : శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి నియోజక వర్గానికి తొలిసారిగా విచ్చేసిన నడుకుదిటి ఈశ్వరరావుకు బుధవారం ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన ఇంచార్జి డాక్టర్ విశ్వక్సేన్ ఘనంగా స్వాగతం పలికారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : బోరుభద్ర సచివాలయంలో వరి విత్తనాలు తెలుగు దేశంల పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడంతో పాటు, వంశధార కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క పనులు చేయిస్తుండటం వల్ల ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయంగా ఉన్నారని అన్నారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుని కలిసిన సిరిపురం

బొరివంకలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బొరివంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం జెమ్స్ హాస్పటల్ డాక్టర్ అప్పికట్ల శ్రీకాంత్ (హృదయరోగ నిపుణులు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రజలకు గుండె సంబంధిత సమస్యలు, వాటికీ తగు జాగ్రత్తలు గురించి వివరించారు. కార్డియాల జిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సుమారుగా 80 మంది రోగులకు రక్త పరీక్షలు, ఈసీజీ నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కూటమి నాయకులు బి. విజయ్ కృష్ణ, బల్లెడ శ్రీపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈవో ప్రసాద్, హెచ్ వి పద్మావతి, సల్ల కృష్ణవేణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, జేమ్స్ ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

యువతలో చైతన్యంతోనే డ్రగ్స్, అడ్డుకట్టు

విశాలాంధ్ర - పొందూరు : యువతలో చైతన్యం తీసుకురావడంతోనే అత్యంత ప్రమాదకర మైన. యువత భవిష్య త్తును అంధకారం చేస్తున్న మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుక ట్టు వేయవచ్చని ఎస్ఈబీ ఎస్సై ఈ రామకృష్ణ అన్నారు. జిల్లా ఎస్ఈబీ అడిషనల్ ఎస్ పి డి. గంగాధరం ఆదేశాలమేరకు అంతరాజ తీయ మాదకద్రవ్య దినోత్సవం సందర్భంగా బుదవారం మండలకేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు.. మాదకద్రవ్యాల దు ప్రభావాలను పాఠశాలల్లో విద్యార్థులకు వివరించాలని అన్నారు. పట్టణంలో ర్యాలీ అనం తరం అంబేద్కర్ కూడలివద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగిసిన విజయ గణపతి ఆరవ వార్షికోత్సవం

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అవలింగి గ్రామంలో గల శ్రీ విజయ గణపతి ఆరవ వార్షికోత్సవం బుధవారంతో ఘనంగా ముగిసింది. స్వామి ప్రాంగణంలో 108 కలశములతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జానీ ప్రసాద్. ఆధ్వర్యంలో జరిగాయి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

ఘనంగా పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట సబ్ రిజిస్ట్రార్‌గా గత రెండేళ్లుగా చక్కనైనా సేవలందించి పదవీ విరమణ కాబోతున్న రాఘ వులను బుధవారం జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మధరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు ఆయా కార్యాలయాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. దుశ్శాలువ కప్పి మెమెంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ అందరితోనూ అన్యోన్యతగా విధుల్లో అంకితభావంతో ఇప్పటి వరకు ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించిన రాఘవులు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నరేష్‌కుమార్, ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ సూర్యనారాయణరెడ్డి, సతీష్, శ్యాం, సంతు, కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, జాక వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కళింగ సంక్షేమ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా బొడ్డేపల్లి లీల

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రప్రదేశ్ కళింగ సంక్షేమ సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షు రాలిగా బొడ్డేపల్లి లీల నియమితులైయ్యారు. ఈ మేరకు అధ్యక్షులు సీపాన వెంకట రమణ ఆమెను నియమించారని ఆ సంఘం మీడియా కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. తనను మహిళా అధ్యక్షురాలిగా నియమించిన సీపాన వెంకట రమణకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కళింగ సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలే నాశనం అవుతాయి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : డ్రగ్స్‌కు అలవాటు పడితే వారి జీవితాలే నాశనం అవుతాయని వజ్రపుకొత్తూరు ఎస్సై సిహెచ్ రామారావు అన్నారు. బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవ సందర్భంగా పూండీలో విద్యార్థులతో పాటు పోలీసులు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చిదు స్నేహాల వల్ల యువత మత్తు పదార్థాలకు బానిస అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మారక ద్రవ్యాలకు బానిసలు కాకూడదు

పలాస న్యాయమూర్తి మాధురి

విశాలాంధ్ర - పలాస : మారక ద్రవ్యాల వాడడం వలన యువత జీవితం చిద్రం చేసు కుంటు న్నారని, వాటికి బానిసలు కాకూడదని, మాదక ద్రవ్యాల వినియోగం చట్టరిత్యా నేరమని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు. మాదురి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదర ద్రవ్యాలు దుర్వినియోగం మరియు అక్రమ రవాణా దినోత్సవాన్ని పురష్కరించుకుని, పలాస డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యల వాడడం అలాగే వాటి అక్రమ రవాణా నిర్మూలించాలని సూచించారు. యువతీ యువకులు మాదక ద్రవ్యలకు బానిసలై తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలాస కోర్టు న్యాయవాదుల సంఘము అధ్యక్షులు యన్. విశ్వేశ్వరావు, న్యాయవాదులు బి.కే.ఆర్ పట్నాయక్, రవికుమార్, కె. దేవరాజు, జి. ప్రభాకర్, టి.శ్యామ్, కె.రజినికుమార్, పి.చిట్టి బాబు, కాలేజి ప్రిన్సిపాల్, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట : యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని బారువ ఎఎస్సై కోడ కృష్ణా రావు పేర్కొన్నారు. ఈ మండలం కొర్లాం గ్రామంలో బాలకృష్ణ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సమావేశమై మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముల లక్ష్మణరావు, డైరెక్టర్ రాంబుడ్డి గణపతి, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భేతాళపురంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - మందస : మండలం భేతాళపురం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటి సహ కారంతో మాదక ద్రవ్యల వాడకం మరియు రవాణా వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం శ్రీ పవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడంలో భాగంగా పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ రావు మజ్జి తెలిపారు. బేతాళపురం ఎంపీటీసీ సూరాడ వాసుదేవరావు ప్రారంభించిన రక్తదాన శిభిరంలో సుమారు 26 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వాసుదేవరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలు వైపు అకర్షితులు కాకుండా ఆరోగ్యంగా జీవించాలని, అత్యవసర సమయాల్లో రక్తదానం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో శ్రీ పవనపుత్ర సేవా సంస్థ అధ్యక్షులు ఆశపన్న బాలరాజు, కార్యదర్శి రాపాక కేశవరావు, సంయుక్త కార్యదర్శి తిరుపతి గౌడ, గ్రామ పెద్దలు జుత్తు. అప్పలస్వామి, దున్న తిరుపతి, దున్న నారాయణ, కీలు తవిటయ్య, తిమ్మాల గణేష్, తెప్పల పురుషోత్తం, కీలు సీతారాం, తాడల సుమన్, దున్న జగదీష్, సంగారు సంతోష్, దున్న అనిల్, యం సంతోష్, గుంటి రవి, సంస్థ సభ్యులు రుంకు తారకేశ్వరరావు, మన్మధరావు, బొడ్డు పురుషోత్తం, గుజ్జు రాము, బిల్లింగి ప్రకాశరావు, రాజమండ్రి అజయ్ మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మందస: తొలకరి వర్షాలు కురిసే కాలంలో పాడి పశువులకు ప్రాణాంతకమైన గొంతు వాపు, జబ్బ వాపు మరియు చిటుక వ్యాధి సోకే ప్రమాదం ఉందని, పాడి రైతులు వీటిపై అప్రమత్తంగా ఉండి వ్యాధి రాకుండా ముందస్తు వ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవాలని మందస మరియు హరిపురం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి సూచించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలలో, అరుదుగా ఆవులు, గొర్రెలు మరియు మేకల్లో కూడా వస్తుందని తెలిపారు. ఈ సీజన్లో పశువులు వర్షంలో తడవడం, ఎక్కువ దూరాలు ప్రయాణించడం, ఎక్కువసేపు ఎండలో ఉండటం, పోషణ సక్రమంగా లేకపోవడం వల్ల పాడి పశువులు ఈ వ్యాధి బారిన పడతాయన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్ర జ్వరం, ఆయాసం, గురక తో పాటు నాసికా రంధ్రాల నుంచి శ్రవాలు కారుతూ ఉంటాయని, వ్యాధి సోకిన పశువులకు వెంటనే వైద్యం అందించకపోతే 24 గంటల్లో మరణించే ప్రమాదం ఉందన్నారు. ఇక జబ్బ వాపు వ్యాధి, పాడి పశువుల్లో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వయసు గల ఆరోగ్యకరమైన, బలిష్టమైన పశువుల్లో వస్తుందని ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం, ఆకలి మందగించుట, భుజంపై గాని తొడపై గాని నొప్పితో కూడిన వాపులు రావడం వలన పశువులు సరిగా నడవలేవని అన్నారు. వ్యాధి సోకిన పశువులకు వెంటనే వైద్యం అందించకపోతే 24 గంటల్లో మరణించే ప్రమాదం ఉందని,ఈ సీజన్లో వ్యాప్తి చెందే చిటుక వ్యాధి బారిన పడిన గొర్రెలు మరియు మేకలలో తీవ్ర జ్వరము, పళ్ళు కొరకడం, వణకడం, బిగుసుకుపోవడం, కాళ్లతో పొట్టను తన్నుకోవడం, చెట్లకు గట్టిగా తలను ఆనించి ఉంచడం, శ్వాస కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. కొన్నిసార్లు కళ్ళ ముందే ఎలాంటి లక్షణాలు లేకుండా హఠాత్తుగా గాలిలోకి ఎగిరి క్రిందపడి చనిపోతాయని,కనుక పాడి రైతులు, పశువుల్లో వచ్చే ఈ ప్రాణాంతకమైన వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని, ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాల్సిందిగా సూచించారు. మందస మండలంలో 1500 డోసుల గొంతు వాపు వ్యాధి నిరోధక టీకాలు, 1620 డోసుల జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాలు, 16000 డోసుల చిటుక వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయని, పాడి రైతులు దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఘనంగా మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - కవిటి : జిల్లా ఎస్పీ రాధిక ఆదేశాలు మేరకు కవిటి సబ్ ఇన్స్పెక్టర్ కే రాము ఆధ్వర్యంలో కవిటి ఎస్ వి జె, డిగ్రీ కాలేజీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 వాలంటీర్లు ఘనంగా జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్ వి జె విద్యాసంస్థల ఆవరణం నుండి కవిటి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డ్రగ్స్ వద్దు -జీవితం ముద్దు,మత్తు జగత్తు -జీవితం చిత్తు, డ్రగ్స్ రహిత సమాజం - సంక్షేమానికి సంకేతం అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కవిటి మూడు రోడ్ల కుదలి వద్ద ఎస్ ఐ కే.రాము ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్సై రాము మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నేటి విద్యార్థులు కొంతమంది దీనికి బానిస అవ్వడం వల్ల వారి జీవితం పాడైపోతుందని వివరించారు. ఈ కార్యక్రమం డిగ్రీ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఎం భాస్కరరావు, పీ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓ లు ఆర్ మహేష్, జి జగన్నాయుకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సందడిగా అంతర్జాతీయ బ్యుటిషియన్ డే

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక హెూటల్ గ్రాండ్‌లో ఇంటర్నేషనల్ బ్యూటీషియన్ డే ప్రముఖ స్టార్ బ్యూటీస్ గ్రూప్ అడ్మిన్, ప్రముఖ బ్యుటిషియన్, అడ్వాన్స్‌డ్ కాస్మటాలజిస్ట్ ప్రిస్కిల్లా గిరిరాజ్ ఆధ్వర్యంలో సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం.సత్యన్నారాయణ ముఖ్య అతిధిగా , మరో విశిష్ఠ అతిధిగా మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతిలు హాజరై స్టార్ బ్యుటిషియన్లుగా వివిధ ప్రాంతాల్లో మహిళా సాధికారత సాధిస్తున్న మహిళలనుద్దేశించి మాట్లాడారు. బ్యుటిషియన్ అంటేనే కేవలం ముఖారవింధాన్ని అందంగా తీర్చిదిద్దడమే కాదని ప్రతి ఒక్కరిలోనూ అందం ఉంటుందని వారిని మానస్సును సైతం అందంగా తీర్చిదిద్దడమే బ్యూటిషియన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వీరి ఆర్ధిక సాధికారతకు అవసరమైన సహాయం అందించాల్సి ఉందని అందు కోసం ప్రత్యేక నిధుని ఏర్పాటు చేయాలని ముఖ్య అతిధులు అభిప్రాయ పడ్డారు. వివిధ ప్రాంతాల్లో బ్యుటిషియన్ కోర్సుల్లో ఆసక్తి ఉన్న మహిళలందర్నీ ఒక గ్రూప్‌గా ఏర్పాటుచేసి వారి ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ప్రతి ఫంక్షన్‌లోనూ బ్యుటిషియన్ల అవసరాన్ని సమాజం గుర్తించేలా ఎడ్మిన్ ప్రిస్కిల్లా గిరిరాజ్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఎవరి మీద ఆధారపడకుండా ఈ రంగాన్ని ఎంచుకొని సమాజంలో బ్యుటి షియన్ అవసరాన్ని చాటి చెప్పిన వారందరికీ అంతర్జాతీయ బ్యుటిషియన్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకురాలు పడపాన సుగుణారెడ్డి, బ్యుటిషియన్లు ధనుశ్రీ, శారదా, సావిత్రి, సంధ్య, ప్రియాంక, మాదురి, వసంత, పార్వతి, సంతోషి, అను, సత్య, మంజు, సంతోషితోపాటు టెక్నిషియన్ నెజిమ, డిస్ట్రబ్యూటర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఎమ్మెల్యే గౌతు శిరీషా

విశాలాంధ్ర - పలాస : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. బుధవారం పలాస మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్ధాల మరియు మాదక ద్రవ్యాల నివారణ (నార్కోటిక్స్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలు ఎన్డిపిఎస్)పై డిఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు రాకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి పాఠశాలలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమం చేపట్టాలని, మేజర్ జంక్షన్లు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల పంటలు సాగు చేస్తే సంబంధిత అధికారులు సమాచారం అందించాలన్నారు. అన్ని శాఖాధికారులు సమన్వయం చేసుకొని పని చేసి డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. అలాగే డిఎస్పీ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాల వాడకం అరికట్టడంపై ప్రభుత్వ ఆదేశాలు పాటించాలన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాకు డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడు తున్నా.. డి అడిక్షన్ సెంటరు వెళ్లాలన్నా 14500 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం: మున్సిపల్ చైర్మన్ బల్ల

ఉజ్వల భవిష్యత్ కలిగిన విద్యార్థులు డ్రగ్స్ వినియోగించడం వలన వారి భవిష్యత్ నాశనం కావడమే కాకుండా ఆ కుటుంబానికి తీవ్ర నష్టాన్ని గురి చేస్తుందని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో చైర్మన్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - పలాస : రైతుల ఆధీనంలో ఉన్న భూములను టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం బొడ్డపాడు రెవిన్యూ పరిధి 66, 67 సర్వే నెంబరులో 22 ఎకరాల తీసుకున్నారని, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా కృషి చేయాలని బొడ్డపాడు రైతులు కోరారు. బుధవారం పలాస టీడీపీ కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే శిరీషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఎళ్ల గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న టౌన్ షిప్ నిర్మాణం కోసం బొడ్డపాడు రావిటి భూములు 150 ఎకరాలను రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఆ భూములు కొనుగోలుపై గత ప్రభుత్వం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆయన అనుచరులు అవకతవకలకు పాల్పడ్డారని, ఆ భూములపై సమగ్రమైన విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే బొడ్డపాడు నుంచి జాతీయ రహదారి వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కిక్కర ఢిల్లీరావు, తామాడ క్రాంతిలు ఉన్నారు.

30న జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఊరు పేరు భైరవకోన

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జీ తెలుగు ఈనెల 30వ తేదీన మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్‌తో మీ ముందుకు ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన ప్రదర్శన కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు. భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి, అక్కడ కనిపించే మనుషులు ఎవరు, గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి, అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే అన్నారు. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైందన్నారు. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

ఎన్ఈఆర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి నియోజకవర్గానికి తొలిసారిగా విచ్చేసిన నడుకుదిటి ఈశ్వరరావుకు బుధవారం ఎచ్చెర్ల మండలానికి చెందిన కూటమి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, నేతలు వావిలపల్లి రామకృష్ణ, అన్నెపు భువనేశ్వరరావు. పైడి ముఖలింగం, గాలి వెంకటరెడ్డి, గొలివి గోవిందరావు. పొన్నాడ అప్పలనాయుడు, కొత కోట అమ్మినాయుడు, గూరు జగపతిబాబు, పైడి అన్నంనాయుడు, మెండ రాజారావు, మూకళ్ల భాస్కరరావు, గటైం శివరామ్, గాడు రామారావు తదితరులు పాల్గొన్నారు.